
# రియల్ హీరో

ప్రఫుల్లచంద్ర



పెళ్ళిచూపులు...

బాపు బొమ్మలాగ అందంగా ఒద్దికగా కూర్చుంది లిఖిత.

ఈసారి తప్పక ఈ సంబంధం స్థిరపడుతుందని ఆమె తల్లిదండ్రులు లలితమ్మ బాలయ్యలకు ఎందుకనో నమ్మకంగా ఉంది. ఘనంగా మర్యాదలు చేస్తున్నారు.

చూడవచ్చిన అబ్బాయి సమీర్‌కి, అతని తల్లిదండ్రులకు మిగిలిన వాళ్ళకూడా అమ్మాయి నచ్చింది. ఇస్తామన్న కట్నకానుకలూ నచ్చాయి. ఇంక, అంగీకారం తెలపడమే...

హటాత్తుగా ఇంటి ముందు మారుతి కారు ఆగింది. సూటు బూటుల్లో అందంగా హుందాగా వున్న ఒక యువకుడు కారు దిగి ఫెళ ఫెళలాడుతూ లోనికొచ్చి...

"ఈ తమాషా ఆపండి. పెళ్ళయిన స్త్రీకి మళ్ళీ ఈ పెళ్ళిచూపులేంటి?" గద్దించాడు.

అక్కడున్న అందరూ బిగుసుకు పోగా గొంతుపెగుల్చుకుని "ఎవరు నువ్వు? ఏమిటీ వాగుడు?" బాలయ్య ఆవేశపడ్డాడు.

"నేను మీ అల్లుడిని మామగారూ! లిఖిత నా భార్య! రెండు నెలల క్రితమే రిజిస్టర్ పెళ్ళి చేసుకున్నాం" దరహాసం చిందించాడు అభి.

లిఖిత కన్నీళ్ళతో తలవంచుకోగా తల్లిదండ్రులు అవమానంతో రగిలిపోయారు.

"సాక్ష్యం ఉందా?" మధ్యవర్తి ముందుకొచ్చి అభిని నిలదీశాడు. అతడు నిర్లక్ష్యంగా జేబులోంచి ఒక కాగితం తీసి అతని చేతిలో పెట్టాడు.

గత ఆగస్ట్ 24న మహేశ్వర ప్రసాద్ గారబ్బాయి అభిషేక్‌కు, బాలయ్య గారమ్మాయి లిఖితకు రిజిస్ట్రార్ సమక్షంలో వివాహం అయినట్టు ఇచ్చిన సర్టిఫికేట్ అది.

మహేశ్వర ప్రసాద్ ప్రముఖ వ్యాపారవేత్త కోటీశ్వరుడు. అభితో తగవు తమకే నష్టం అని గ్రహించిన మధ్యవర్తి మౌనంగా ఆ కాగితాన్ని బాలయ్య చేతిలో పెట్టాడు. దాన్ని లాక్కుని చదివిన సమీర్ తండ్రి కొరకొరా బాలయ్య వైపు చూసి తన వాళ్ళకు సైగ చేశాడు. ఒక్కొక్కరే లేచి విశ్శబ్దంగా అందరూ వెళ్ళిపోయారు. చూపులకే వేడివుంటే తండ్రి చూసిన చూపుకు లిఖిత మాడి మసి అయేది!

* * *

రెండు రోజులు గడిచాక - సాయంకాలం పార్కులో వంపంగి మానుని ఆనుకొని కూర్చుంది లిఖిత. కొద్ది దూరంలో అభి. వాళ్ళ కెదురుగా దట్టంగా గోడలాగ పెరిగిన క్రోటన్స్, రంగు రంగుల పూలతో.

"ఇలా చేశావేమిటి, అభీ!" బాధగా అడిగింది లిఖిత.

"ఏమయితేనేం. పెళ్ళి తప్పిందిగా" నవ్వేశాడు. అభి.

నిజానికి తనని చూడవస్తున్న సమీర్ మంచివాడు కాదనీ, అతనికి బోలెడు ఎఫైర్స్ ఉన్నాయనీ, తాగుబోతు, తిరుగుబోతు అనీ అతని వల్ల మోసపోయిన అమ్మాయి లిఖితకు స్వయంగా చెప్పింది. ఆ విషయం తను తల్లిదండ్రులకు చెబితే వాళ్ళు తేలికగా తీసుకొని - పెళ్లయాక మారిపోతాడులే అనేశారు.


అభికి చెప్పుకొని రక్షించమని కోరితే అతడు చేసిన నిర్వాకం ఇది! పెనం మీంచి పొయ్యిలో పడినట్టుంది లిఖిత పరిస్థితి. తల్లిదండ్రులు శత్రువులాగ తనని అనుక్షణం వేధిస్తున్నారు. వాళ్ళూ వేదన పడుతున్నారు.

ఈ విషయాలన్నీ చెబితే అభి తేలికగా నవ్వేశాడు.

"ఇంతకూ ఆ సర్టిఫికేట్ ఎలా సంపాదించావ్?" ఆమె స్వరంలో బాధ గింగురుమంది.

అభి స్నేహితుడా మధ్య రిజిస్టర్ పెళ్ళి చేసుకున్నాడు. ఆ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీ తీయించి, పేరులు, తేదీ ఉన్నచోట తెల్లకాగితం ముక్కలంటించి తమ పేరులు, కొత్త తేదీ టైపు చేయించి మళ్ళీ జిరాక్స్ కాపీ తీయించాడట.

## ఎల్.వి. ప్రసాద్ నిజాయితీ



అక్కినేని, కృష్ణకుమారి 'జంటగా నటించిన 'భార్యాభర్తలు' తెలుగు చిత్రం విజయవంతమై 1961 లో ఉత్తమ చిత్రంగా నేషనల్ అవార్డు పొందింది. ఈ చిత్రాన్ని తమిళంలో శివాజీ గణేశన్, సరోజాదేవి జంటగా నిర్మించారు. ఆ చిత్రం పేరు 'ఇరువర్ ఉల్లం' చిత్రానికి ఆనాటి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి మాటలు (సంభాషణలు) రాశారు. ఈ చిత్రానికి దర్శక నిర్మాత ఎల్.వి. ప్రసాద్‌గారే. చిత్రం పూర్తయిన వెంటనే ఆ చిత్రాన్ని కరుణానిధి చూసి, ప్రసాద్‌గారితో, ఈ చిత్రం తప్పక వందరోజులు ఆడుతుంది గ్యారంటీ అని అన్నారట. అందుకు ప్రసాద్‌గారు కరుణానిధితో "ఈ చిత్రం 100 రోజులు ఆడుతుందన్న నమ్మకం నాకు లేదు. ఒక వేళ మీరన్నట్లుగా ఈ చిత్రం వంద రోజులు ఆడితే మీకు 10 వేల రూపాయలు బహుమానంగా యిస్తాను" అన్నారట.

అయితే ఈ తమిళచిత్రం విజయవంతంగా వందరోజులు ఆడింది. 101 వ రోజు ఉదయం తెల్లవారుజామున ప్రసాద్‌గారు కరుణానిధి ఇంటికి బయలుదేరి వచ్చారు. చెప్పిన మాట ప్రకారం 10 వేల రూపాయలు కరుణానిధిగారికి అందజేశారు.

ఇది ప్రసాద్‌గారి నిజాయితీకి నిదర్శనం. *సేకరణ : పిళ్ళారిసెట్టి ఆదికేశవరావు*


చదవండి! చదివించండి!!

# ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

**నవంబర్ 2004 సంచిక**

**విజ్ఞాన వినోదాల విపంచిక**





## చిరంజీవి తల్లిగా టాబు!

**చి**రంజీవి ద్విపాత్రాభినయం చేస్తున్న సినిమాలో ఆయన తల్లిగా టాబూ నటిస్తోంది. త్వరలో ప్రారంభం కానున్న సినిమాలో తండ్రీ కొడుకులుగా చిరంజీవి ద్విపాత్రాభినయం చేస్తున్నారు. తండ్రి చిరంజీవికి జంటగా టాబూ నటిస్తుండగా, కొడుకు జంటగా దియామీర్జా చేస్తోంది.

"కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడింది అంటారు. ఆ సర్టిఫికేట్ నా భవిష్యత్తునే నాశనం చేసేట్టుంది. నాకింక పెళ్ళి కాదేమో" ఆమెకు కన్నీళ్ళు తిరిగాయి.

"దిగులు చెందకు లిఖీ! అది దొంగ సర్టిఫికేట్ అని సులభంగానే నిరూపించవచ్చు. ఆ హడావుడిలో ఎవరూ గమనించలేదు గాని జాగ్రత్తగా పరిశీలిస్తే కాగితం అంటించిన జాడ, టైపు అక్షరాల్లో తేడా తెలుస్తాయి. అదీకాక ఆగస్ట్ 24 ఆదివారం. ఆ రోజు రిజిస్టర్ పెళ్ళిళ్ళు ఉండవు" ధైర్యం చెప్పాడు అభి.

"కానీ నా మీద పడిన మచ్చ మిగిలిపోతుంది!" విషణ్ణంగా నవ్వింది లిఖిత.

అప్పుడే ఎదురుగా వున్న క్రోటన్ మొక్కల్లో ఏదో సవ్వడి. ఉడుత పరుగులు కాబోలు. అటు వైపే చూస్తోంది లిఖిత. అభి ఆ సవ్వడిని పట్టించుకోనేలేదు. అదే సమయంలో కింద పడిన సంపంగి పువ్వుని చేతిలోకి తీసుకొని గుండెనిండా సువాసన పీల్చుకొని ఆమె చేతిలో దాన్ని పెట్టాడు.

"నిజం చెప్పాలంటే నేను నిన్ను ప్రేమిస్తున్నా లిఖితా! నిన్ను పెళ్ళి చేసుకోవాలన్న దూరాలోచనతోనే సర్టిఫికేట్ సృష్టించాను. ఇప్పుడు నా వాళ్ళుగాని, నీవాళ్ళుగానీ కాదనలేరు!" గలగలా నవ్వేశాడు అభి.

షాక్ అయిన లిఖిత అతని వైపు కళ్ళు పెద్దవి చేసుకొని చూస్తూ "నువ్వుండేదా కొండపై. నేనుండేదీ నేలపై. ఎలా కుదురుతుంది!" అడిగింది మృదువుగా.

"నువ్వు కొండెక్కి రాలేకపోతే నేనే కొండదిగి వస్తాను!" కొంటెగా అన్నాడు.

సరిగా అప్పుడే – ష్.. ష్.. ష్ శబ్దంతో ఒక బాకు సర్రున దూసుకు రావడం, చేతిలోని సంపంగి పువ్వుని తలలో తురుముకోడానికి లిఖిత కాస్త జరగడం, బాకు సంపంగి మానులో దిగబడి పోవడం లిప్తలో జరిగిపోయాయి. ఆమె ప్రక్కకి జరగకపోతే బాకు ఆమె గుండెల్లో దిగేది!

అభి చటుక్కున క్రోటన్ పొదవైపు పరిగెత్తాడు కాని అక్కడ దాగినవాడు పారిపోయాడు. అభి వెంటాడినా దొరకలేదు. వెనక్కి వచ్చేశాడు. లిఖిత ఒణికిపోతోంది. "నిన్నో నన్నో చంపడానికి ప్రయత్నం, అభీ!" అంది భయవిహ్వలంగా.

ఆలోచిస్తూ ఆమె ప్రక్కనే కూలబడ్డాడు అభి. తమని చంపాల్సిన అవసరం ఎవరికుంది? ఎందుకు? పెళ్ళి చూపులు అభాసు అయి, అవమానంగా భావించిన సమీర్ గాని, అతని తండ్రిగాని ఈ ఘాతుకానికి తలపడ్డారా!

❄ ❄ ❄

ఓ రాత్రి ఏడు గంటలకు సిటీ బస్సుదిగి ఇంటికి వెళ్తోంది లిఖిత. అక్కడంతా చీకటి. హటాత్తుగా దూసుకొచ్చిన కారు ఆమె ప్రక్కనే ఆగడం, చటుక్కున కారులోంచి ఒకడు దిగి ఆమెను కారులోకి నెట్టడానికి ప్రయత్నించడం, ఆమె తప్పించుకొని దూరంగా జరిగి అరవడం, జనం గుమిక్కూడడం, కారు ఉడాయించడం అరక్షణంలో జరిగిపోయాయి.

మొన్న పార్కులో హత్యా ప్రయత్నం... ఇప్పుడు కిడ్నాప్ ప్రయత్నం! దైవానుగ్రహం వల్ల తప్పించుకుంది గానీ... లేకుంటే...! ఎవరు సూత్రధారి? ఎందుకు తన మీద పగ! ... ఆమె ఇంక ఆలోచించలేకపోయింది.

మరోరోజు – మెయిన్ రోడ్ మీద, పట్టపగలు అందరూ చూస్తుండగా ఎదురుగా బైక్ మీద దూసుకొస్తున్న యువకుడు పిస్తోలు తీసి ఢాం అనిపించి అదే వేగంతో దూసుకుపోయాడు. లిఖిత ఎడమ జబ్బగుండా గుండు దూసుకుపోగా విపరీతమైన బాధ... రక్తం... ఆమె స్పృహ తప్పి పడిపోగా ఎవరో ఆమెను ఆస్పత్రిలో చేర్పించి తల్లిదండ్రులకు కబురు పంపారు.

మెలుకువ వచ్చి చూస్తే తను ఆస్పత్రి బెడ్ మీద... చేతికి బ్యాండేజీ... చుట్టూ మూగి ఆత్రంగా చూస్తున్న బంధువులు... అమ్మా, నాన్నా... ఏడుస్తూ.

ఆమె కళ్ళు తెరవగానే అందరూ ఆత్రంగా సానుభూతి, ప్రశ్నలూ కురిపించారు. ఆమె బాధగా కళ్ళు మూసుకుంది. నర్స్ అందర్నీ బయటకు పంపివేస్తున్న సవ్వడి...

ఆమె మళ్ళీ కళ్ళు తెరిచేసరికి ప్రక్కన అభి – తన వంతు సానుభూతి కురిపిస్తూ.

గుండు జస్ట్ అలా దూసుకు పోయింది. ఎముక ఫ్రాక్చర్ అవలేదు. ప్రాణ భయం లేదు. మందులు వాడుతూ వారం రోజులు విశ్రాంతి తీసుకుంటే చాలని డాక్టర్ చెప్పాడట.

"నాకిప్పుడే భయం పట్టుకుంది అభీ! మూడు సార్లు తప్పించుకున్నాను. కానీ ఈ ఆస్పత్రి బెడ్ మీదే, ఇక్కడే నాలుగో హత్యాప్రయత్నం జరుగుతుంది. నా మరణం ఖాయం అనిపిస్తోంది" అని ఏడ్చేసింది.

దగ్గరగా జరిగి ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొని "నీ ప్రాణానికి నా ప్రాణం అడ్డువేస్తా. దిగులు చెందకు లిఖీ!" అన్నాడు మృదువుగా.

ఆమె బరువుగా కళ్ళు మూసుకోగానే – అతడు గది మూలకు వెళ్ళి సెల్‌ఫోన్ తీసి ఎవరికో ఫోన్ చేశాడు! చటుక్కున ఆమె కళ్ళు తెరిచి చూడనే చూసింది!

❄ ❄ ❄

రాత్రి... టైమ్ రెండు గంటలు... ఆస్పత్రి నిద్రపోతోంది.

లిఖిత కూడా నిద్రపోతోంది. గోడవద్ద బెంచీ మీద ఆమె తల్లి లలితమ్మా నిద్రపోతోంది. గదిలో నైట్‌ల్యాంప్ మసక మసకగా వెలుగుతోంది.

అప్పుడే నైట్ డ్యూటీ డాక్టర్ గదిలోకి నిశ్శబ్దంగా ప్రవేశించాడు. బెంచీ మీద పడుకున్న లలితమ్మ వైపు కాసేపు చూసి బెడ్‌ని సమీపించాడు. జేబులోంచి సిరెంజ్ తీసి మందు ఎక్కించాడు. కొద్దిగా వంగి లిఖిత జబ్బ మీద ఇంజక్షన్ చేసి చల్లగా జారుకున్నాడు.

మరో అరగంటకు మేల్కొన్న లలితమ్మ

లైట్‌వేసి లిఖితను చూస్తూనే షాక్ అయింది. ఆమె చెయ్యి పట్టుకొని చూసి గజగజ ఒణికిపోయింది. "నర్స్! నర్స్!" అని అరిచింది గాని భయంలో ఆమె స్వరం గొంతుదాటి బయట పడలేదు. తడబడుతూ, ఎవరో తరుముకొస్తున్నట్టు డ్యూటీ డాక్టర్ ఉండే గదికి పరిగెత్తింది.

"డాక్టర్! డాక్టర్! అమ్మాయికేదో అయింది. ముఖం కాలిపోయినట్టు భయంకరంగా ఉంది. చలనం లేదు. ఒళ్ళు చల్లబడింది. వచ్చి చూడండి" కంగారుగా అంది.

డాక్టరు విసవిసా ఆ గదిలోకి వెళ్ళాడు. వెనకనే వెళ్ళిన లలితమ్మ మళ్ళీ షాకయింది!

ఆ బెడ్‌మీద లిఖిత హాయిగా నిద్రపోతోంది! ముఖం మామూలుగానే ఉంది! పట్టరాని ఆశ్చర్యంతో ఆమె చెయ్యి పట్టుకొని లాగింది లలితమ్మ. లిఖిత మత్తుగా కళ్ళు తెరిచి మళ్ళీ మూసుకుంది.

"జోకులకు సమయం, సందర్భం ఉండాలి" విసుక్కుంటూ డాక్టర్ వెళ్ళిపోయాడు.

దిగ్భ్రమగా బెంచీమీద కూలబడింది లలితమ్మ. సరిగా అప్పుడే అభిలోని కొచ్చాడు. లిఖిత నిద్ర ఏమయిందోగాని రంగున లేచి కూర్చుంది! "ఆ రాస్కెల్ ఎవడో తెలిసిందా? చెప్పు! ఆ రాస్కెల్ ఎవడు?"

అభి చెప్పలేదు.

అభి చూపించినది దొంగ సర్టిఫికెట్ అనీ, తమ పెళ్ళి కాలేదనీ, త్వరలో అవుతుందనీ లిఖిత చెప్పింది గాని నమ్మకం కుదరక అమ్మాయి భవిష్యత్తు గురించి లలితమ్మకు ఆందోళనగానే ఉంది. ఇప్పుడిక్కడ అభి కనిపించగానే ఇబ్బందిగా ఉందామెకు.

"ఏమిటే ఇదంతా!" చిరాకుగా అడిగింది. లిఖిత సమాధానం చెప్పకుండా అభివైపు చూసింది. ఇంక దాచిపెట్టడం అనవసరం అనిపించిందతనికి.

లిఖితపై వాలుగోసారి ఆస్పత్రిలోనే హత్యా ప్రయత్నం జరగవచ్చని భావించిన అభి డిటెక్టివ్ విక్రంకి ఫోన్ చేసి రప్పించి రక్షణ పథకం ఆలోచించి ఆస్పత్రి సిబ్బందిలో నమ్మకస్తుల సహకారం అర్థించారట.

లలితమ్మ నిద్రపోగానే పథకం ప్రకారం లిఖితను వేరే గదిలోకి తరలించి ఆమె స్థానంలో మరో యువతి శవాన్ని ఉంచారు.

ప్రేమ వ్యవహారంలో దగాపడి ఒంటి మీద కిరసనాయిల్ పోసుకొని నిప్పంటించుకుందట ఆ యువతి. ఆమెను ఎవరో ఆస్పత్రిలో చేర్పిస్తే ఆ మధ్యాహ్నమే ఆమె చనిపోయింది. శవాన్ని తీసుకెళ్ళడానికి బంధువులెవరూ రాలేదు. ఆ శవం ఇలా ఉపయోగపడింది.

లిఖితను చంపడానికి మరో ఆస్పత్రికి చెందిన కాంపౌండర్ డాక్టర్ వేషంలో వచ్చి విషం యింజెక్షన్ ఇచ్చాడు. కాని శవానికి ఇంజెక్షన్ ఎక్కదు. కాని ఆ మసక చీకటిలో, ఆ టెన్షన్‌లో బెడ్ మీద ఉన్నది శవం అని అతడు గ్రహించనేలేదు.

ఇంజెక్షన్ చేసి అతడు బయటకు రాగానే గుమ్మం వద్దనే కాచుకొని వున్న పోలీసులు అతని నోరు నొక్కి ప్రక్కగదిలోకి లాక్కుపోయి నిజం కక్కించారు.

తర్వాత శవాన్ని తీసుకుపోయి లిఖితను ప్రవేశపెట్టాలనుకుంటే ఈలోగా లలితమ్మ హడావుడి చేసింది. ఆమె డాక్టర్ వద్దకు వెళ్ళగానే శవం వెళ్ళిపోయి లిఖిత వచ్చేసింది.

"ఇంతకూ సూత్రధారి ఎవరు?" అడిగింది లిఖిత. ఇప్పుడామె హృదయం ఎంతో తేలిక పడింది. కాని అభి గంభీరంగా మారిపోయాడు.

"చెప్పుబాబూ" లలితమ్మ కూడా అడిగింది.

"మా నాన్న!"

తల్లీ కూతురూ ఉలిక్కిపడి అతని వైపు చూశారు.

"ఔను, మా నాన్నే! ఫ్లాప్ తెలుగు సినిమా విలన్ లాగ లిఖితను లేపేస్తే నేను చవట లాగా ఇంట్లో పడి ఉంటాననీ తను చూపించిన పిల్లనే పెళ్ళి చేసుకుంటాననీ భావించారు ఆయన! కాని ప్రేమ కోసం ఏమైనా చేయగల రియల్ హీరో నేను అని గ్రహించలేక పోయారు" అన్నాడు గొప్పగా.

అయితే కూతురు కాపురం దినదినగండం అవుతుందేమోనని లలితమ్మ భయపడింది.

"ఇప్పుడు లిఖితను రక్షించుకున్నట్టే, పెళ్ళయాక కూడా ఆమెను కంటికి రెప్పలా కాపాడుకోగలనని నమ్మండి" అన్నాడు అభి రియల్ హీరోలాగ.

లిఖిత కళ్ళు మిలమిలా మెరిశాయి. ❀

## మీకు తెలుసా?

❀ ప్రపంచంలో అతి పురాతన వార్తా పత్రిక ఆస్ట్రియాకు చెందిన వినెనర్ జీతుంగ్ ఆఫ్ వియన్నా. ఇది 1703 నుండి ఏడేళ్ళు మినహా ఇప్పటివరకూ నిరాటంకంగా ప్రచురితమవుతోంది.

❀ భగవంతుడి మాతృదేశం (గాడ్స్ ఓన్ కంట్రీ) అనేది కేరళ రాష్ట్ర టూరిజం డిపార్ట్‌మెంట్ మోటో.

❀ ప్రపంచంలోకెల్లా ఎత్తయిన ప్రదేశంలో ఏటిఎమ్‌ను నెలకొల్పిన బ్యాంక్ యుటిఐ బ్యాంక్. తూర్పు సిక్కింలోని 'తెగు' వద్ద సముద్రమట్టానికి 13,200 అడుగుల ఎత్తున ఈ ఏటిఎమ్‌ను ఏర్పాటు చేశారు.

❀ 1972లో మానవ మస్తిష్కాన్ని పరీక్షించేందుకు మొట్టమొదటిసారిగా క్యాట్.స్కాన్‌ను ఉపయోగించినది గాడ్‌ఫ్రే హాన్స్‌ఫీల్డ్.

– ఎం.ఎ. షరీఫ్

